క్లుప్తంగా

సౌదీ అరేబియాలో బతుకమ్మ వేడుక



బాల్కొండ: సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో తెలుగు మహిళల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. అనంతరం దసరా వేడుకలను నిర్వహించారు. ప్రియాంక, శ్రీకార్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

హమాలీ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి



రుద్రూర్ : మండల కేంద్రంలో హమాలి భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని హమాలి యూనియన్ రుద్రూర్ మండల కన్వీనర్ బందేల భీమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రుద్రూర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 50 ఏండ్లు నిండిన హమాలీ కార్మికులకు నెలకు రూ. ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీ యూనియన్ నాయకులు మహబూబ్, గంగాధర్, ఎర్రన్న లక్ష్మణ్, భూమయ్య, రాములు, గంగారం, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షత్రీయులకు కోర్టు కేసులలో ఉచిత సేవలు



ఆర్మూర్‌టౌన్: క్షత్రీయ కులస్తులకు కోర్టు కేసులలో ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా వాదిస్తానని ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గటడి ఆనంద్ ప్రకటించారు. పట్టణంలోని చిన్న బజార్ వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో దుర్గాదేవి నవరాత్రి విజయదశమి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఉచిత నోటరీ సేవలు అందిస్తున్నానని క్షత్రీయులు ఈసేవలను వినియోగించుకోవాలని తెలిపారు. క్షత్రీయ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, ఉపాధ్యక్షుడు జెస్సు ఆనంద్, యువజన సమాజ్ అధ్యక్షులు సంతోష్, పడాల్ గణేష్, ఖాందేష్ శ్రీనివాస్, బొబిడే కిషన్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



బోధన్: సాలూర మండలం కుమ్మన్‌పల్లిలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ అ య్యప్ప సేవా, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శాఖ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి , షుగర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. రోగుల కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటిలో మోతి బిందు కలిగిన పలువు రికి ఉచిత ఆపరేషన్ కోసం బోధన్ లయన్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు.లయన్స్ డిస్ట్రిక్ ఐ క్యాంప్ చైర్మన్ సూరబత్తుని శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవా అధ్యక్షుడు ఎం. గోవింద్ రెడ్డి, కార్యదర్శి కుమ్మరి పోశెట్టి, ప్రతినిధులు ఆదినారాయణరెడ్డి,సవిత, రాజేందర్, డాక్టర్ అజయ్, ఆశావర్కర్ సవిత, ఎన్ఆర్ఐ దొడ్ల అజయ్ రెడ్డి, గంగస్ దిలీప్,ఆవుల సాయికుమార్ తదితరులున్నారు.

కేవీపీఎస్ హెగ్డోలి కన్వీనర్‌గా శంకర్

రుద్రూర్: పోతంగల్ మండలం హెగ్డోలి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) కన్వీనర్‌గా శంకర్, కో కన్వీనర్‌గా ఆంజనేయులును శుక్రవారం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ గంగాధర్ నియామకం చేశారని సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. సమాజంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

హాల్ నిర్మాణానికి భూమి పూజ

నిజామాబాద్ రూరల్ : నగరంలోని కంఠేశ్వర్ ఆలయంలో శుక్రవారం హాల్ నిర్మాణానికి ఆలయ కార్యదర్శి శ్రీరాం రవీందర్ భూమి పూజ చేశారు. ఇందుకు కోసం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రూ.12 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అమ్మరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దసరా వేడుకలు



రుద్రూర్ మండలం అంబం (ఆర్) గ్రామంలో శమీ చెట్టు వద్ద పూజలు చేస్తున్న గ్రామ పెద్దలు



సాలూర శివారులో శమీ చెట్టుకు పూజ చేసి ఆకులు తెంపుకుంటున్న గ్రామస్తులు

వేల్పూర్/బాల్కొండ/వర్ని/రుద్రూర్/ బోధన్ : ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, బాల్కొండ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులు శమీ చెట్టుకు పూజలు నిర్వహించినంతరం దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేల్పూర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్ రెడ్డి దసరా వేడుకల్లో పాల్గొన్నారు. పండగ సందర్భంగా దేవి ఆలయాలు, దుర్గామాత మండపాల వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు.



వేల్పూర్‌లో శమీ చెట్టుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేశ్‌రెడ్డి



బాల్కొండలో శమీ చెట్టు వద్ద గ్రామస్తులు



బాల్కొండలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఆయుధ పూజలో పాల్గొన్న గ్రామస్తులు



గోవూరులో ..

క్రికెట్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం



సాలంపాడ్ క్యాంప్‌లో విజేతలతో ఏఎంసీ డైరెక్టర్ ఆవుల బాలకృష్ణారెడ్డి

బోధన్: దసరా పండుగను పురస్కరించుకుని సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్‌నకు చెందిన సాలంపాడ్ క్యాంప్ సేవా సొసైటీ ఆధ్వ ర్యంలో బోధన్ పట్టణ ఎన్ఎస్ఎఫ్ మైదానంలో గ్రామ యువతకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. గురువారం గ్రామంలో బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ డైరెక్టర్ ఆవుల బాలకృష్ణారెడ్డి విచ్చేసి విజేత జట్టుకు బహుమతులను అందించారు. విన్నర్ జట్టు కెప్టెన్ పేరం దయాకర్ రెడ్డి, టీం సభ్యులు బహుమతులు అందుకున్నారు. సేవా సొసైటీ అధ్యక్షుడు ఏరువ జస్వంత్ రెడ్డి, గ్రామ యువకులు పాల్గొన్నారు.

వేల్పూర్‌లో సర్కిల్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

వేల్పూర్: మండల కేంద్రంలో దసరా ఉత్సవాల సందర్భంగా సర్కిల్ క్రికెట్ టోర్నీని బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మొండి అశోక్ శుక్రవారం ప్రారంభించారు. ఆటలలో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడాలని క్రీడాకారులకు సూచించారు. నిర్వాహకులు మదన్, నరేశ్, ఉపేంద్ర, విఘ్నేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో..

6న ధర్నాను జయప్రదం చేయాలి

జక్రాన్‌పల్లి : కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఈనెల 6న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. జక్రాన్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పలు చోట్ల రావణ దహనం

ఆర్మూర్‌టౌన్/బోధన్ టౌన్/కమ్మర్‌పల్లి/ఆర్మూర్: ఆర్మూర్, బోధన్ పట్టణాల్లో విజయదశమి వేడుకల సందర్భంగా రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు. ఆర్మూర్‌లోని జంబిహనుమాన్ ఆలయంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి మాట్లాడారు. సర్వ సమాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన రథోత్సవం జెండా బాలాజీ ఆలయం నుంచి మొదలైన, చిన్న బజార్, పాతబస్టాండ్ మీదుగా జంబిహనుమాన్ ఆలయంలో చేరుకొని రథోత్సవం ముందు రావణ దహనం నిర్వహించారు. బోధన్‌లోని రామ్ లీలా మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా నేపాల్ సింగ్ హాజరయ్యారు. ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ సహ ప్రాంత ప్రచారక్ ప్రభు కుమార్ జీ హాజరై మాట్లాడుతూ చెడుపై సాధించిన విజయమే విజయదశమి అని పేర్కొన్నారు.కమ్మర్‌పల్లి గ్రామాభివృద్ధి కమిటీ నిర్వహించిన మహిషాసుర దహనం కార్యక్రమం గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలూర్ మండల కేంద్రంలో మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రావణ దహనం కార్యక్రమం నిర్వహించారు.



బోధన్‌లోని శక్కర్‌నగర్ కాలనీలో..



కమ్మర్‌పల్లిలో మహిషాసురుడి దిష్టిబొమ్మ..



ఆలూర్‌లో రావణ దహనం..



ఆర్మూర్‌లోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో రావణ దహనం



ఆర్మూర్‌లో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



ఆర్మూర్‌లోని జంబిహనుమాన్ ఆలయ ఆవరణలో రావణ దహనం చూడడానికి వచ్చిన ప్రజలు

అభివృద్ధి కోసం పని చేస్తా

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- అంకాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అలయ్ బలాయ్



అంకాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: తనకు జన్మనిచ్చిన ఊరు.. నియోజకవర్గం అభివృద్ధి కోసం మాత్రమే తాను పని చేస్తానంటూ తనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బంధుత్వం, స్నేహం ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అలయ్ బలాయ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో స్థిర పడ్డప్పటికీ కన్నవారి యోగా క్షేమాలు పట్టించుకుంటూ సొంత ఊరి కోసం ఏమైనా చేయాలని సూచించారు. సమావేశంలో జాతీయ పసుపు బోర్డు సంస్థ చైర్మన్ పల్లె గంగారెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి



రుద్రూర్‌లో... ఆర్యవైశ్య సంఘం సభ్యులు



ఆర్మూర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వేల్పూర్‌లో ...

ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ నియోజకవర్గాల్లో గురువారం మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థ, ఆర్యవైశ్య సంఘ సభ్యులు గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు నివాళులు అర్పించారు.

– ఆర్మూర్‌టౌన్/బాల్కొండ/వర్ని/రుద్రూర్/బోధన్ టౌన్



బాల్కొండ మండల కేంద్రంలో.. లయన్స్ క్లబ్ సభ్యులు



వర్ని మండల కేంద్రంలో.. అధికారులు



బోధన్‌లో.. మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ

వైభవంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర



బోధన్‌లో సార్వజనిక్ దుర్గామాత శోభాయాత్ర రథానికి పూజలు చేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పాల్గొన్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్



ప్రత్యేకాలంకరణలో శ్రీసార్వజనిక్ దుర్గామాత



ఎడపల్లి మండల కేంద్రంలో ..

వేల్పూర్/కమ్మర్‌పల్లి/రుద్రూర్/బోధన్‌రూరల్/బోధన్ : బోధన్‌లో శ్రీ సార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాతల శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో శ్రీ సార్వజనిక్ దుర్గామాత రథానికి ఉత్సవ కమిటీ అధ్యక్షులు నంద్యాల శ్యామ్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, సీఐ వెంకటనారాయణ, పట్టణ ప్రముఖులు శోభాయాత్ర రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ఘనంగా ప్రారంభించారు. అలాగే సీపీ సాయి చైతన్య నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను స్థానిక పోలీసులతో కలిసి పర్యవేక్షించారు.



పోతంగల్ మండల కేంద్రంలో..

వేల్పూర్, కమ్మర్‌పల్లి,కోటగిరి, పోతంగల్, రుద్రూర్, సాలూర, ఎడపల్లి మండల కేంద్రా ల్లో దుర్గామత నిమజ్జన శోభాయత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేల్పూర్‌లో ట్రాక్టరుపై దుర్గాదేవి విగ్రహాన్ని స్థానిక రామాలయం నుంచి ప్రధాన రహదారిపై, కమ్మర్‌పల్లిలో వీడీసీ ఆధ్వర్యంలో లక్ష్మీ నృసింహస్వామి దేవాలయం నుంచి మహిళల మంగళహారతులు, డప్పువాయిద్యాలు, బాజా భజంత్రీలు, నృత్యాల మధ్య ఊరేగించారు.



వేల్పూర్‌లో ..



కోటగిరిలో ..



సాలూరలో మండపంవద్ద శోభాయాత్రను ప్రారంభిస్తున్న సార్వజనిక్ దుర్గామాత ఉత్సవ కమిటీ ప్రతినిధులు

సాలూరలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



సాలూర మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవంలో పాల్గొన్న కార్యకర్తలు, గ్రామస్తులు

బోధన్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపంలో విజయ దశమి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్‌రావు బలిరాం హెగ్డేవార్, గోళ్వార్కర్,భరతమాత చిత్ర పటాలకు పూజలు చేశారు.కాషాయ జెండాను ఆవిష్కరించారు. సంఘ ప్రతినిధులు ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ నేపథ్యం, వందేళ్ల ప్రస్థానంలో చారిత్రిక ఘట్టాలు,,లక్ష్యాలను వివరించారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ్‌రావు బలిరాం హెగ్డేవార్ పూర్వీకులది రెంజల్ మండలలోని కందకుర్తి గ్రామమని తెలిపారు.అనంతరం గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కవాతు నిర్వహించారు. గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.